క్లుప్తంగా

ఆహ్వానం



మధుసూదన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న నాయకులు, యువకులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మగూడ గ్రామ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిన్నారం ఎంపీటీసీ వెంకటేశంగౌడ్, ఉపసర్పంచ్ సంజీవులతో పాటు శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు సత్యానారాయణ యాదవ్‌లు మాట్లాడుతూ.. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథుగా హాజరవుతారన్నారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉత్సవాలకు విరాళం



అనిల్‌కుమార్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మల్లిఖార్జునస్వామి ఉత్సవాలకు బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి తనవంతుగా శనివారం రూ.10వేలు విరాళంగా అందించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అనిల్‌కుమార్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు. అనంతరం జాతర పత్రికను నిర్వాహకులు ఆయనకు అందజేశారు.

సన్మానం



అంజయ్యను సన్మానిస్తున్న సంఘం నాయకులు

రాయికోడ్(అందోల్): జిల్లా గొల్ల కురుమల ఎంప్లాయిస్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన అంజయ్యకు శనివారం రాయికోడ్‌లో మండల గొల్ల కురుమల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. గొల్ల కురుమలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. ఈ నెల 26వ తేదీన జిల్లా కేంద్రం సంగారెడ్డిలో దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణకు మండలంలోని గొల్ల కురుమలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. విద్యతోనే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని ప్రతి గొల్ల కురుమ కుటుంబ పెద్దలు తమ పిల్లలకు నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాములు, నాగార్జున, మల్లేశం, తుకారామ్, లక్ష్మణ్, అంజి తదితరులు ఉన్నారు.

టర్కీ బాధితులకు అండగా..



టర్కీ బాధితుల కోసం సేకరించిన వస్తువులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): టర్కీ భూకంప బాధితులకు తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు, డ్రై ఫ్రూట్స్, స్వెటర్లను సేకరించారు. ఈ సందర్భంగా నైబర్ హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరగారి రమణ మాట్లాడుతూ.. టర్కీలో భూకంపం రావడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం చలి కూడా ఎక్కువగా ఉండటంతో వారికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

మునిపల్లి(అందోల్): క్వింటాల్ పత్తికి సుమారు రూ.16.365ల చొప్పున గిట్టుబాటు ధర కల్పించి, రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ మంతూర్ సుధాకర్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కురుకుపోయే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. క్వింటాల్ పత్తి ప్రస్తుతం 7.800 నుంచి 8000 రూపాయల ధర ఉండడంతో పంట దిగుబడి కోసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టగిట్టుబాటు ధర కలిప్పించి, రైతులను ఆదుకోవాలని కోరారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక



కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తి ప్రియాంక సిరిసిల్లా

నారాయణఖేడ్: చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని ఖేడ్ జూనియర్ సివిల్‌జడ్జీ కోర్టు న్యాయమూర్తి ప్రియాంక సిరిసిల్లా అన్నారు. నారాయణఖేడ్ కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. కక్షిదారుల పరస్పర అంగీకారంతో పరిష్కరించదగ్గ కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాలపై అవగాహన ఉంటే నేరాలు చేయడానికి భయపడి నేరాలు తగ్గే అవకాశాలు ఉంటాయన్నారు. చిన్నచిన్న విషయాలతో ఘర్షణలు, గొడవలు పడి కేసులు పెట్టుకుని పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ వ్యయప్రయాసలకు గురికావద్దన్నారు. కక్షిదారుల పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్ దోహదం చేస్తుందన్నారు. న్యాయవాదులు పాల్గొన్నారు.

రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలి

జోగిపేట(అందోల్): ప్రజలు, కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని జోగిపేట మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమయం, డబ్బులు వృథా కాకుండా కేసులను త్వరగా పరిష్కరించుకోవాలన్నారు. రాజీమార్గమే రాజ మార్గమని అన్నారు. రాజీ కుదుర్చుకొని ఇరువురు కలిసి మెలిసి ఉండాలని సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో వివిధ రకాల 139 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతిగౌడ్, ఏజీపీ హరినారాయణవర్మ, బార్ అధ్యక్షులు వెంకట్ రామ్రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నారాయణ రెడ్డి, విఠల్రెడ్డి, కృష్ణారెడ్డి, సంగమేశ్వర్, అల్లే శ్రీకాంత్, లింగమయ్య, చంద్రారెడ్డి, శివ ప్రసాద్, వెంకటకృష్ణ, మల్లేశం, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



జోగిపేట కోర్టులో రాజీపత్రం అందిస్తున్న జడ్జి ధనలక్ష్మి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కార్పొరేటర్లుగా గెలిచి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేశ్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. భారతినగర్ డివిజన్లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. వారు వేర్వేరుగా మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్యయాదవ్, సీనియర్ నాయకులు బూరుగడ్డ నగేశ్, ఆదర్శ్‌రెడ్డి, గోవింద్, పరమేశ్‌యాదవ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



కార్పొరేటర్ పుష్ప నగేశ్ దంపతులను సన్మానిస్తున్న కార్యకర్తలు

హమారా ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలి



ఖేడ్‌లో అమర ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సంఘాల నాయకులు

నారాయణఖేడ్: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ రాజీవ్‌చౌక్‌లో శనివారం హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భీంఆర్మీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు సురేష్, బీఎస్పీ అధ్యక్షుడు అలిగే జీవన్‌కుమార్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొటారి నర్సింహులు, అంబేడ్కర్ సేన ఖేడ్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, సంజీవులు, భీంఆర్మీ పార్టీ నాయకులు లక్కీ, లక్ష్మణ్, తుకారాం, అంబదాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కోహీర్(జహీరాబాద్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సమతా సైనిక్‌దల్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కోహీర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వ్యక్తిగత ప్రతిష్టను పంచుకోవడానికి దురుద్దేశ పూర్వకంగా వ్యాఖ్యలు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చారన్నారు. హమారా ప్రసాద్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సమతా సైనిక్‌దల్ నాయకులు శ్రీనివాస్, తుల్జారామ్, కిరణ్‌కుమార్, శ్రీధర్, రవి, విజమ్ ఉన్నారు.

14న అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవాలి

నారాయణఖేడ్: ఈనెల 14న పుల్వామా అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవాలని విశ్వహిందూ పరిషత్ ఖేడ్ ప్రఖండ ప్రముఖ్ అశోక్ యాదవ్, పట్టణ ప్రముఖ్ నీలేశ్, శారీరక్ ప్రముఖ్ రోహిత్ లాల్, హనుమాన్ చాలీసా ప్రముఖ్ వంశీతోపాటు పలువురు భజరంగ్‌దళ్ నాయకులు పిలుపు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం ఖేడ్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల ఆవరణల్లోని గోడలకు అతికించారు. ప్రేమికుల దినోత్సవం కాకుండా సైనికుల త్యాగాలను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణదినం జరుపుకోవాలన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

సేవాలాల్ జయంతి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

నారాయణఖేడ్: సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఈనెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఖేడ్ మండలం డీఎన్టీ తండా, నర్సాపూర్, మాణిక్‌నాయక్ తండా, తుక్యానాయక్ తండా, మేఘ్యానాయక్ తండా, దర్గా తండా, ఖరానాయక్ తండా, ఈదుల్ తండాల్లో శనివారం ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఉత్సవాలను అన్ని తండాల్లోనూ ఘనంగా నిర్వహించాలని ఉత్సవ సమితి బాధ్యులు కోరారు. కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, ఉత్సవ కమిటీ బాధ్యులు రాజునాయక్, లక్ష్మణ్‌నాయక్, రమేష్ నాయక్, గంగారాం, మోహన్‌నాయక్, రఘునాయక్, ఆయా తండాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తండావాసులు

నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలి

మునిపల్లి(అందోల్): పంటలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని మాజీ ఎంపీపీ రాంరెడ్డి సంబంధిత అధికారులను శనివారం కోరారు. తరచు విద్యుత్ అంతరాయం కలగడంతో పంటలకు సరైన నీరు అందడం లేదన్నారు. విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయడంతో పంటలకు ఎంతో ఉపయోగమే కాకుండా పంట దిగుబడి వస్తుందన్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.

వైభవంగా మల్లికార్జున కల్యాణం



మల్లికార్జున స్వామి కల్యాణాన్ని నిర్వహిస్తున్న పురోహితులు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామంలో శనివారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని వీక్షించారు. అదేవిధంగా ఆలయ 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ, సర్పంచ్ గంగన్న, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన హనుమాన్ ఆలయం



బారులు తీరిన భక్తులు

నారాయణఖేడ్: ఖేడ్ మండలంలోఇ కొండాపూర్‌లో హనుమాన్ ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ప్రతీ శనివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. రెండో శనివారం సెలవుదినం కావడంతో భక్తుల సంఖ్య పెరిగింది. బారులు తీరి హనుమాన్ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్ ఆశీస్సులు పొందారు. భక్తుల సహకారంతో అన్నప్రసాద వితరణ చేపట్టారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఘనంగా ఆలయ వార్షికోత్సవం**



నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పేట్‌లో శనివారం వీరభద్రేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ స్వప్న అభిషేక్ షెట్కార్, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులుస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

◆ **పీవోటీ చట్టాన్ని రద్దు చేయాలి**

నారాయణఖేడ్: పీవోటీ– 1977 చట్టాన్ని రద్దుచేసి, అసైన్డ్ భూములున్నవారికి సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని తెలంగాణ అసైన్డ్‌ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల శివయ్య కోరారు. శనివారం ఖేడ్‌వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 16.50 లక్షల కుటుంబాలకు 20 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయన్నారు. 1977లో చేసిన పీవోటీ చట్టం ప్రకారం అసైన్డ్ భూములు క్రయవిక్రయాలు, లీజు, పేరు మార్పిడి, నిర్మాణాలకు అవకాశం లేకుండా నిబంధనలు పొందుపర్చారన్నారు.

◆ **పరామర్శ**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాలకు టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోల శ్రీనివాస్ హాజరయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపీపీ ఉపాధ్యక్షుడు గౌసొద్దీన్ తండ్రి మైనొద్దీన్‌ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో నిర్వహించిన పలు శుభా కార్యక్రమాలకు హాజరయ్యారు. ఆయన వెంట నాయకులు తన్వీర్, నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రఫీయొద్దీన్, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రప్ప, సంగ్రాంపాటిల్, రత్నం, తదితరులు ఉన్నారు.

◆ **ప్రత్యేక పూజలు**

జహీరాబాద్: జహీరాబాద్ పట్టణంలోని మహీంద్ర కాలనీలోని పద్మావతి సమేత వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం రాయబారం, ఎదురుకోళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారుల ప్రవచాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

◆ **వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): భక్తుల గోవింద నామస్మరణ.. అన్నమయ్య సంకీర్తనల నడుమ.. భక్తకోటి కలియుగ దైవం.. ఏడుకొండల వేంకటేశ్వరుడికి శనివారం మండల పరిధిలోని వెంకటాపూర్, కంబాలపల్లి గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంభాలపల్లిలో స్వామివారిని డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

◆ **ఆర్థికసాయం**

జిన్నారం(పటాన్‌చెరు): కానుకుంట గ్రామానికి చెందిన చాకలి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేత మధుసూదన్‌రెడ్డి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అంత్యక్రియలకు ప్రకటించారు. ఈ నగదును నాయకులు మల్లేశ్, కాంతారావు, నర్సింగ్‌గౌడ్ తదితరులు మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు.

రహదారుల అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

జిన్నారం(పటాన్‌చెరు): మారుమూల గ్రామాల్లోని రహదారులను అభివృద్ధి చేసేలా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. జిన్నారం మండలంలోని జంగంపేట గ్రామంలో రూ.40లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్లు, యూజీడీ నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాలను అభివృద్ధి చేసేలా ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులను కేటాయిస్తోందన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాలను అభివృద్ధి చేయటంలో నిర్లక్ష్యం వహించాయని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పల్లెలు అభివృద్ధిని సంతరించుకుంటున్నాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ వెంకటయ్య, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీటీసీ వెంకటేశంగౌడ్, ఉపసర్పంచ్ గోవర్ధన్‌గౌడ్, నాయకులు రాజేశ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలి

పటాన్‌చెరు టౌన్: తల్లిదండ్రులు పిల్లలను సెల్‌ఫోన్ వాడకానికి దూరంగా ఉంచాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని చైతన్య హైస్కూల్‌లో నిర్వహించిన ఆన్‌వెల్‌డే కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు చైతన్య హైస్కూల్ డైరక్టర్ నరసింహ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ పీపీ రాథోడ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివ నామస్మరణతో చిట్కుల్ పరవశించిపోవాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మధుముదిరాజ్



మాట్లాడుతున్న మధు

పటాన్‌చెరుటౌన్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఈ నెల 18న రాత్రి చిట్కుల్‌లో నిర్వహించే శివోత్సవం కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం చిట్కుల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న చిట్కుల్ గ్రామంలో నిర్వహించే శివోత్సవంపై ఎంఎన్ఆర్ యువసేన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి భక్తులు వేల సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో ఏ ఒక్కరికి ఇబ్బంది కాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఉండాలని, అక్కడే నిలుపుకునేలా యువసేన సభ్యులు చూడాలన్నారు. కార్యక్రమం నిర్వహించే మల్లన్నగుడి ప్రాంగణంతో పాటు చిట్కుల్ గ్రామం మొత్తం శివనామస్మరణతో మార్మోగాలన్నారు. చిట్కుల్‌లో ఆ పరమశివుడే తాండవించిన అనుభూతి భక్తులకు కలగాలన్నారు. 12 శివలింగ అవతారాలకు భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం ఉంటుందని, నర్మదా నది నుంచి శివలింగాన్ని తీసుకొస్తున్నట్లు చెప్పారు. శివపార్వతులకు ఇస్నాపూర్ చౌరస్తా నుంచి కార్యక్రమ వేదిక వరకు శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. శివపార్వతుల కల్యాణం, లింగోద్భవ సమయంలో అభిషేకం, హోమం, మహన్యాస రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతాయన్నారు. గీతామాధురి, శ్రీకృష్ణ, రేవంత్, సాహితీ చాగంటి, మధుప్రియ వంటి ప్రముఖ గాయనీగాయకులతో సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పెద్దఎత్తున నిర్వహిస్తున్న శివోత్సవానికి వేలాది మంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంతో ఎంఎస్ఆర్ యువసేన సభ్యులు భక్తిభావంతో సేవకులుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ ఎస్ఎమ్ఆర్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో బాలాజీ నగర్‌లో గల శ్రీదేవీ భూదేవీ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. చైర్‌పర్సన్ రోజారాణి, కౌన్సిలర్ చంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధుతోపాటు స్థానిక కౌన్సిలర్‌లు, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై పూజలు చేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



ఉత్సవాల్లో కౌన్సిలర్ చంద్రారెడ్డి దంపతులు

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

ఝరాసంగం(జహీరాబాద్): వీరశైవ జగద్గురు రేణుకాచార్య మహాస్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం ఝరాసంగంలోని హనుమాన్ మందిర్ ఆవరణలో వైదిక సంస్కార క్రియలు, విగ్రహ జలాభిషేకం, హోమం, పూర్ణాహుతి, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్ఛరణంల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనసిరి ఆశ్రమ పీఠాధిపతి 108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి, సర్పంచ్ జగదీశ్వర్, కేతకి పాలక మండలి సభ్యులు నాగేశ్వర్ సజ్జన్, కమిటీ అధ్యక్షుడు రుద్రయ్య స్వామి, కమిటీ సభ్యులు మల్లయ్య స్వామి, సంగయ్య స్వామి, బసయ్య స్వామి, నాగేందర్, నాగయ్య స్వామి, సుభాష్, రాచయ్య స్వామి, సంగన్న, శీను పాటిల్, తదితరులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న పీఠాధిపతి, నాయకులు, తదితరులు

టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఈ నెల 20న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ విద్యారంగ సమస్యలపై అనునిత్యం ఉద్యమిస్తూ ముందుకు వెళ్తుందన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 20న మండల, జిల్లాస్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా టాప్ టెన్ నిలిచిన వారికి, అలాగే మండలానికి ముగ్గురికి బహుమతులు ఇస్తామన్నారు. ప్రముఖులతో నూతన సిలబస్ ఆధారంగా రూపొందించిన ప్రశ్నాపత్రం 100 మార్కులతో అన్ని సబ్జెక్టులలో మల్టిపుల్ ఛాయిస్, ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో ఉంటుందన్నారు. విద్యార్థులు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఎస్ఎఫ్ఐ కార్యకర్తల(9533687400)ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నవీన్, నాయకులు రాఘవ, విజయ్ తేజ, వంశీ, భరత్, నరేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్

సీసీరోడ్డు పనులు ప్రారంభం

కొండపాక(గజ్వేల్): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీరోడ్డు పనులను సర్పంచ్ కోల శ్రీనివాస్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోల సద్గుణ మాట్లాడుతూ.. పరిసరాలు పరిశుభ్రమయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సీసీరోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు చేపట్టిందన్నారు. పనులు పారదర్శకంగా జరిగేలా కాంట్రాక్టర్ చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు సత్తమ్మ, నాయకులు కోల శ్రీనివాస్, రెడ్డమైన రమేశ్, శివరాత్రి బాబు, కృష్ణ, తూం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సద్గుణ

జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని మంత్రి హరీశ్‌రావు క్యాంప్ కార్యాలయంలో నిర్వహించనున్న జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేద్దామని ఉద్యోగ, ఉపాధ్యాయుల మహిళా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు లక్కిరెడ్డి విజయ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 5.30గంటలకు కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.